క్లుప్తంగా

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



నిజామాబాద్అర్బన్: ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వచ్చే నెల 12 నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘ ప్రతినిధులు కోరారు. ఈమేరకు శనివారం వారు నగరంలో కోటగల్లి జూనియర్ కళాశాలలో కార్యక్రమ పోస్టర్లు ఆవిష్కరించారు. సంఘ నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తోందన్నారు. నాయకులు మహేష్, విశాల్, గంగోత్రి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో..



నిజామాబాద్అర్బన్: నూతన జాతీయ విద్యావిధానం రద్దు కోసం ఫిబ్రవరి 3న పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమంను విజవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు. నగరంలోని నీలం రామచంద్రయ్య భవన్‌లో శనివారం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. నాయకులు గౌతమ్ కుమార్, రాజేశ్వర్, కార్తిక్, ప్రిన్స్, దేవిక, రవీందర్, రామకృష్ణ, సాయినాథ్, నిఖిల్, మనోజ్ పాల్గొన్నారు.

'ఆర్యసమాజ్'కు అండగా ఉంటా



సుభాష్‌నగర్: ఆర్యసమాజ్‌కు అండగా ఉంటానని, ప్రతి సంవత్సరం శ్రద్ధానంద బలిదాన కార్యక్రమాన్ని నిర్వహించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు శ్రద్ధానంద్ గంజ్‌లో శనివారం ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో శ్రద్ధానంద్ బలిదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ధన్‌పాల్ పాల్గొని, మాట్లాడారు. స్వామి శ్రద్ధానంద స్వాతంత్ర్య సమరయోధుడని, ఆర్య సమాజ సన్యాసి అని తెలిపారు. ఆర్యసమాజ్ అధ్యక్షుడు కరిపె సూర్యప్రకాశ్, కార్పొరేటర్ పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్, మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు లాభిషెట్టి శ్రీనివాస్, నాయకులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, ఆనంద్, పవన్, మఠం పవన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పీఆర్టీయూ ముందుకు సాగుతుందని సంఘం జిల్లా అధ్యక్షుడు పొద్దుటూరి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రంలోని మోపాల్ జెడ్పీహెచ్ఎస్‌లో శనివారం పీఆర్టీయూ మండల సమావేశం నిర్వహించారు. నూతన ప్రభుత్వం దృష్టికి టీచర్ల సమస్యలను పీఆర్టీయూ తీసుకెళ్లిందన్నారు. వెంకటేశ్వర్ గౌడ్, రవీందర్ నాయక్, రవీంద్రకుమార్, సాయిలు, శ్రీరాం నాయక్ పాల్గొన్నారు.

సంఘం అభివృద్ధికి సహకరించండి



సుభాష్‌నగర్: జిల్లా కేంద్రంలోని తమ సంఘం అభివృద్ధి కోసం నిధులు కేటాయించి సహకరించాలని ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణను రైతేరాజు మున్నూరుకాపు సంఘ సభ్యులు కోరారు. నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం వారు ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యే వారి సమస్యలకు సానుకూలంగా స్పందించారు. నాయకులు మల్లేష్, సాయిలు, చందు, రాజు, రమణ పాల్గొన్నారు.

సెలవుల్లో మున్సిపల్ కమిషనర్

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మంద మకరందు ఈనెల 27వరకు వ్యక్తిగత సెలవుల్లో వెళ్లారు. దీంతో ఇన్‌చార్జి కమిషనర్‌గా మున్సిపల్ కార్యదర్శి శ్రీపాద రమేశ్వర్ కొనసాగనున్నారు. అలాగే మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ 20 రోజులుగా విధులకు రావడంలేదు. వేరేచోట పోస్టింగ్‌కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.



నగరంలోని ఉత్తర తిరుపతి ఆలయంలో స్వామివారు



ఆలయం వద్ద క్యూలో ఉన్న భకులు



భక్తులతో కిటకిటలాడుతున్న జెండాబాలాజీ ఆలయం



సారంగాపూర్ కోదండరామాలయంలో హారతులతో మహిళలు

భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

డిచ్‌పల్లి:సిరికొండ/మోపాల్(నిజామాబాద్‌రూరల్)/నిజామాబాద్ సిటీ/నిజామాబాద్‌రూరల్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని వైష్ణవాలయాల్లో శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆయా ఆలయాల్లో స్వామివార్లను ఉత్తర ద్వారం గుండా దర్శనం చేసుకున్నారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. నగరంలోని ఖిల్లా రామాలయంలో ఆలయ కమిటీ, భక్తుల ఆధ్వర్యంలో దీపోత్సవం నిర్వహించారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తాటి వీరేశం 65 ఏళ్ల మహిళా రైతు భూదేవికి సన్మానం చేశారు. మోపాల్ మండలంలోని నర్సింగ్‌పల్లిలోగల ఇందూరు తిరుమల గోవింద వనమాల క్షేత్రంలో స్వామివారి గరుడ వాహన సేవ తర్వాత ఉత్తర ద్వారం గుండా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. దేవనాథ్ జీయర్ స్వామి, గంగోత్రి రామానుజ దాసు స్వామి వారు భక్తులనుద్దేశించి ప్రవచనాలు చేశారు. ఆలయ క్యాలెండర్‌ను దేవనాథ్ జీయర్ స్వామి, గంగోత్రి రామానుజ దాసు స్వామి ఆవిష్కరించి, ప్రథమ క్యాలెండర్‌ను మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు అందజేశారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా జెండా బాలాజీ ఆలయం, సుభాష్‌నగర్‌లోని రామాలయంలో పూజలు నిర్వహించారు. స్వామి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని పల్లకీ మోశారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, వర్ధిల్లాలని స్వామి వారికి మొక్కుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.



డిచ్‌పల్లిలోని ఏడోబెటాలియన్‌లోగల వేంకటేశ్వర ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



జెండాబాలాజీ ఆలయంలో పల్లకీసేవలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా



నర్సింగ్‌పల్లిలో స్వామివారి గరుడ వాహన సేవలో పాల్గొన్న స్వాములు



సుభాష్‌నగర్ రామాలయంలోని స్వామివారు



ధర్మారం(బి)లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో..



తూంపల్లిలో పల్లకీసేవ నిర్వహిస్తున్న భక్తులు



భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్న పూజారులు



దేవతామూర్తులను దర్శించుకుంటున్న భక్తులు



నగరంలోని ఖిల్లా రామాలయంలో దీపారాధన



స్వామివారి ఆలయ క్యాలెండర్లతో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



ఇందూరు తిరుపతిలో ఉత్సవాల్లో పాల్గొన్న సుదర్శన్‌రెడ్డి, తదితరులు

అన్నివర్గాల సంక్షేమమే బీజేపీ లక్ష్యం







నగరంలో క్రైస్తవులకు కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే.. వివిధ వేషధారణలో నిర్మలహృదయ పాఠశాల విద్యార్థులు.. ముస్తాబైన చర్చి

సుభాష్‌నగర్: దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని అంబేడ్కర్ భవన్‌లో శనివారం మైనార్టీశాఖ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి, క్రిస్మస్ కానుకలను అందజేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై, మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలకు ప్రతియేటా కానుకలను అందజేస్తుందన్నారు. అంతకుముందు క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. మేయర్ దండు నీతూకిరణ్, కృష్ణవేణి, డేవిడ్, జోసెఫ్ పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

నిజామాబాద్ సిటీ/సిరికొండ: నగరంలోని నిర్మల హృదయ పాఠశాలలో క్రీస్తు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అసిస్టెంట్ పీస్ట్ ఆఫ్ సెయింట్ చర్చ్ ఫాదర్ రోమాల్డ్ జోసెఫ్, నిర్మల హృదయ పాఠశాల కరస్పాండెంట్ యూ నిర్మల హాజరై, క్రీస్తు సందేశాన్ని అందించారు. అనంతరం క్రీస్తు జననం గురించి విద్యార్థులు నాటక ప్రదర్శన చేశారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. హెచ్ఎం సిస్టర్లు సరిత, సుందరి, మమత, సురేఖ తదితరులు పాల్గొన్నారు. అలాగే సిరికొండలోని కిడ్స్‌పార్క్ పాఠశాల విద్యార్థులను చర్చికి తీసుకెళ్లి ఏసుక్రీస్తు పుట్టుక గురించి వివరించారు.

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం





డీబీ తండాలో పొలాన్ని పరిశీలిస్తున్న విద్యార్థులు.. వరి నాట్లు వేస్తున్న విశ్వవికాస్ స్కూల్ విద్యార్థులు

ధర్పల్లి/నిజామాబాద్అర్బన్/మోపాల్/సిరికొండ/నిజామాబాద్ రూరల్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శనివారం జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులు స్థానిక గ్రామాల్లోని వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. రైతులతో మాట్లాడి, వారి అనుభవాలను తెలుసుకున్నారు. సిరికొండలో విద్యార్థులు జైకిసాన్ అక్షర క్రమంలో కూర్చొని రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. సారంగాపూర్ బీఈడీ కళాశాలలో రైతు దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విశ్వవికాస్ స్కూల్ ప్రిన్సిపాల్ సుస్మిత, సారంగాపూర్ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ సాయిలు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం సిబ్బంది ఉన్నారు.

పీవీకి భారతరత్న ప్రకటించాలి



నిజామాబాద్ సిటీ/మోపాల్(నిజామాబాద్‌రూరల్)/సిరికొండ: భారతదేశ మాజీ ప్రధాని, తెలంగాణ ముద్దుబిడ్డ దివంగత పీవీ నర్సింహారావుకు వెంటనే భారత రత్న ప్రకటించాలని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కిరణ్ దేశ్‌ముఖ్ డిమాండ్ చేశారు. నగరశివారులోని బోర్గాం(పి) చౌరస్తాలో శనివారం పీవీ నర్సింహారావు 19వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలేసి ఘన నివాళ్లర్పించారు. నాయకులు రొట్టె సురేష్ శర్మ, రమేష్, రాజ్‌కాంత్ రావు పాల్గొన్నారు. సిరికొండలోని సత్యశోధక్ పాఠశాలలో పీవీ చిత్ర పటానికి ప్రిన్సిపాల్ నర్సయ్య నివాళులర్పించారు.

మహిళల హక్కులపై అవగాహన

ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి గ్రామంలో శనివారం జిల్లా మహిళ సాధికారికత ఆధ్వర్యంలో మహిళల హక్కులపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శోభ, భాగ్యలక్ష్మి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ఈవో శంకర్ మాట్లాడుతూ.. మహిళల హక్కులు, గర్భిణుల ఆరోగ్యం, బేటీ బచావో- బేటి పడావో, స్త్రీ పురుషుల సమానత్వం అనే అంశాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలను వివరించారు. సిబ్బంది నవత, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	26	గాజరుగడ్డ	40	60
బెండకాయ	60	90	పచ్చిమిర్చి	50	75
జీరకాయ	60	90	దోసకాయ	20	40
దొండకాయ	45	75	ఆలుగడ్డ	16	35
బీర్నీసుకాయ	50	80	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిపువ్వు	40	60
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	60	80
మెంతికూర	70	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	50	80	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	63,300	వెండి (కిలో)	77,800
22 క్యారెట్స్	58,367		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-2 డంకీ(హిందీ) 9.30, 4.15, 10.30; హాయ్ నాన్న(తెలుగు) 7.25
- స్క్రీన్-3 సలార్(తెలుగు) 9.25, 12.45, 4.05, 7.25, 10.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 సలార్(తెలుగు) 8.00, 11.35, 3.10, 6.45, 10.20
- స్క్రీన్-2 సలార్(తెలుగు) 8.30, 12.05, 3.40, 7.15, 10.50
- స్క్రీన్-3 సలార్(తెలుగు) 6.40, 11.00; ఆక్వామెన్2(ఇంగ్లీష్-3డీ)-10.15,8.15; హాయ్ నాన్న(తెలుగు)-1.00; యానిమల్(తెలుగు)-4.15
- స్క్రీన్-4 డంకీ(హిందీ) 9.20, 12.40, 4.00, 7.20, 10.40

- దేవి సలార్(తెలుగు)
- నటరాజ్ యానిమల్(హిందీ)
- లలితామహల్ సలార్(తెలుగు)
- విజయ్ సలార్(తెలుగు)

సంక్షిప్తం

నియామకం

నిజామాబాద్‌నాగారం: జాతీయ బీసీ సంక్షేమ సంఘం బాల్కొండ నియోజకవర్గ అధ్యక్షుడిగా మొండి అశోక్ నియమితులయ్యారు. నగరంలో శనివారం జిల్లా అధ్యక్షుడు కెంపుల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగందుల మురళి ఆయనకు నియామక పత్రాన్ని అందించారు. లక్ష్మణ రావు, శ్యాం,పంచారెడ్డి చరణ్,స్వామి యాదవ్ పాల్గొన్నారు.

నిజామాబాద్అర్బన్: నాగారం 300 క్వార్టర్‌లోని ఖలీల్‌వాడి డిప్యూటీ డీఈవో క్యాడర్ గ్రేడ్ వన్ ఇన్‌చార్జి హెడ్మాస్టర్‌గా శంకర్ భవన్ పీజీ హెడ్ మాస్టర్ వాసుదేవరావు నియమితులయ్యారు. అనంతరం పాఠశాలను సందర్శించారు.

సుభాష్‌నగర్: ఖిల్లా రామ్ మందిర్ మండల ఓబీసీ మోర్చా ఐటీ సెల్ కన్వీనర్‌గా మిద్దె కుశాల్ నియమితులయ్యారు. నిజామాబాద్ ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ దుద్దోల్ల గిరిబాబు శనివారం ఆయనకు నియామక పత్రం అందజేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్‌నాగారం: తెలంగాణ విద్యుత్ పెన్షనర్స్ అసోసియేషన్ నిజామాబాద్ సర్కిల్ యూనిట్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పంచరెడ్డి లక్ష్మన్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ధర్మరాజు, ఉపాధ్యక్షులుగా నారాయణ, నర్సారెడ్డి,తదితరులు ఎన్నికయ్యారు. నాయకులు నర్సింలు తదితరులు ఉన్నారు.

ఆఫీసర్స్ క్లబ్..



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని క్లబ్ సభ్యులు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్‌కు అధ్యక్షుడి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, ఉపాధ్యక్షులుగా తాహెర్ బిన్ హందాన్, కార్యదర్శిగా చిలువేరి సత్యం, సహాయ కార్యదర్శిగా కెతవత్ వెంకట్ రాములు, కోశాధికారిగా గంగాకిషన్ ఎన్నికయ్యారు.

విశ్వ భారతి విద్యాలయంలో ఫుడ్ ఫెస్టివల్

నిజామాబాద్అర్బన్: నగరంలోని విశ్వభారతి విద్యాలయంలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. సుమారు 70 రకాల వంటకాలతో ఫుడ్ స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. హెచ్ఎం శ్యాంసుందర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రేఖరెడ్డి పాల్గొన్నారు.

లంబాడాలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

మోపాల్: లంబాడ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఉపసర్పంచుల ఫోరం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ బాలు నాయక్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. అలాగే సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని పేర్కొన్నారు.

పేకాడుతున్న ముగ్గురి అరెస్ట్

జక్రానపల్లి: మండలంలోని అర్గుల్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై తిరుపతి శనివారం తెలిపారు. వారి నుంచి రూ.3520 స్వాధీనం చేసుకున్నామన్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ

సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్‌లో అయ్యప్ప స్వామి మహా పడిపూజను స్వాములు శనివారం వైభవంగా నిర్వహించారు. కులకర్ణి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులకు పంచామృతాభిషేకాలను నిర్వహించారు.